అంశం: 24

# అంతరించిపోతున్న జాతులను పరిరక్షిద్దాం

**లక్ష్యం:**

పక్షుల్ని, జంతువుల్ని పరిరక్షించుకోవాలి. అది మన బాధ్యత.

**నేపథ్యం:**

జీవావరణంలో ప్రతి ప్రాణికి, మొక్కలకు, జంతువులకు, సూక్ష్మజీవులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. వాటి ఆవాస ప్రాంతాలను విధ్వంసం చేయడం, వేటాడడం మొదలగు కార్యకలాపాల ద్వారా వీటిలో కొన్ని ప్రాణులు అంతరించిపోయే దశకు చేరుకున్నాయి. వీటినే తరిగిపోతున్న జంతుజాలాలు అంటారు. భారతదేశంతో సహా చాలా దేశాలు తరిగిపోతున్న జంతుజాలాన్ని రక్షించడంకోసం ప్రత్యేక చట్టాలను అమలులోకి తెచ్చాయి. అదే విధంగా తరిగిపోతున్న జంతు జాలాన్ని రక్షించడానికి రక్షిత అటవీ ప్రాంతాలను ప్రత్యేకంగా ఏర్పాటుచేయడం చేస్తున్నారు. అయినప్పటికీ ఇప్పటికే కొన్ని జంతువులు నిశ్శబ్దంగా కనుమరుగైపోతున్నాయి. పర్యావరణ సమతుల్యం పాటించడానికి, తరిగిపోతున్న జంతుజాలాన్ని సంరక్షించడానికి కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.





**పద్ధతి:**

1. నీటిలో, భూమిపైన నివసించే, అంతరించిపోతున్న జంతువులు, పక్షులను గుర్తించి ఒక జాబితా తయారుచేయండి.
2. ఆ జంతువులు ఏ ప్రాంతానికి చెందినవో గుర్తించి, ఆ ప్రాంతాల గురించి రాయండి.
3. వీటి సంఖ్య తగ్గిపోవడానికి కారణాలు తెలుసుకోండి.

©SCERT, TELANGANA

4. గత 10 సంవత్సరాలలో వాటి సంఖ్య ఏ క్రమంలో తగ్గుతూ వస్తుందో ఫ్లోచార్ట్ ద్వారా చూపండి.
5. అంతరించిపోతున్న జీవజాతులను సంరక్షించే వివిధ సంరక్షణ కేంద్రాలు , రక్షిత అడవుల వివరాలతో జాబితా తయారుచేయండి.
6. జంతువులు అంతరించి పోకుండా తీసుకోవాల్సిన చర్యలను రాయండి.

**ముగింపు:**

ప్రకృతిలో ప్రతి జీవి విలువైనదే. దేని ప్రత్యేకత దానికి ఉంటుంది. ఒక ప్రాణి అంతరించిందంటే ఆహార జాలంలో అది తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. పరిసరాలలో నుండి పిచ్చుకలన్నీ మాయమైపోతే కీటకాల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. ఇది పంటలపై ప్రభావాన్ని చూపిస్తుంది. దిగుబడి తగ్గిపోతుంది. అందుకే జీవజాతులన్నీ జీవించేలా మన చర్యలుండాలి.

మీ అధ్యయనం ఆధారంగా ఆయా జంతువులు, వాటి ఆవాసప్రాంతాల చిత్రాలను పొందుపరుస్తూ ఒక నివేదిక రూపొందించండి.

**తదుపరి చర్యలు:**

1. మీ అధ్యయన నివేదికను వార్తా పత్రికల్లో లేదా దినపత్రికల్లో ప్రచురించే ప్రయత్నం చేయండి.
2. గతంలో అంతరించిపోయిన కొన్ని జంతు జాతులు ఏ కారణాలవల్ల అంతరించాయో తెలుసుకోవడానికి ప్రయత్నించండి. మరికొన్ని అంతరించిపోకుండా మనం ఏమేమి చేయవచ్చు.
3. అంతరించిపోతున్న జంతువులను క్లోనింగ్ ద్వారా సంరక్షించటం సరైన పరిష్కారమేనా? ఈ అంశంపై మీ తరగతిలో చర్చను నిర్వహించండి.





గత 20 సంవత్సరాలలో 500 ఒంటికొమ్ము ఖడ్గమృగాలు, అస్సాంలోని కజిరంగా జాతీయ ఉద్యానవనంలో వేటగాళ్ళ బారినపడి చనిపోయాయి. ఖడ్గమృగాల కొమ్ములలో లైంగిక వాంఛను పెంచే రసాయనాలున్నాయని వాటిని చైనా దేశానికి తరలించడమే కాక ఇతర ఆసియా దేశాలలో అమ్ముతున్నారని నిపుణులు తెలిపారు. వీటితో తూర్పు మధ్య దేశాలలో కత్తులు మరియు ఖడ్గాల పిడులను తయారుచేస్తారు. ఒక కిలో కొమ్ములను 35,000 అమెరికా డాలర్లకు అమ్ముతారు.



SCERT TELANGANA